క్లుప్తంగా

న్యాయవాది గోరంట్ల చిరంజీవికి డాక్టరేట్



ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకుంటున్న న్యాయవాది గోరంట్ల చిరంజీవి

ఏలూరు (టూటౌన్): నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది గోరంట్ల చిరంజీవికి డాక్టరేట్ లభించింది. ఇటీవల గుంటూరులో నిర్వహించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన ప్రముఖులకు విశిష్ట ప్రతిభా పురస్కారాలను పూర్వ సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ప్రస్తుత రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది చిరంజీవి గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. డాక్టరేట్ అందుకున్న చిరంజీవిని పలువురు ప్రముఖులు అభినందించారు. అభినందనలు తెలిపిన వారిలో ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, న్యాయవాదులు, భీమవరం డీఎన్ఆర్ కాలేజీ లా విభాగానికి చెందిన హెచ్ఓడీలు, విద్యార్థులు ఉన్నారు.

టీటీడీ బోర్డు మెంబర్‌గా సత్యం నియామకంపై హర్షం

ఏలూరు టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా ఏలూరు నగరానికి చెందిన నెరుసు నాగసత్యం నియమితులు కావటంపై ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ఆళ్ళనాని అభినందనలు తెలిపారు. ఏలూరులోని శ్రీరామ్‌నగర్ క్యాంపు కార్యాలయంలో నెరుసు సత్యం సోదరులు జిల్లా ఎన్‌జీవోస్ కార్యదర్శి నెరుసు రామారావు ఎమ్మెల్యే ఆళ్ళనాని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. టీటీడీ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేస్తూ ఆధ్యాత్మిక భావంతో భక్తులకు సేవ చేయాలని ఎమ్మెల్యే నాని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏపీ ఎన్‌జీవో అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నేడు శ్రీపర్రులో ఎమ్మెల్యే పర్యటన

ఏలూరు రూరల్: ఏలూరు మండలం శ్రీపర్రు గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పర్యటించనున్నారని ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు చెప్పారు. సాయంత్రం 3 గంటల నుంచి గ్రామంలో నిర్వహించనున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులు, నాయకులతో చర్చిస్తారని వివరించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల తీరును సమీక్షిస్తారన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు

- ఏలూరులో 109వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం
- 28వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే ఆళ్ళ నాని



ఏలూరు 28వ డివిజన్‌లో గడపగడపకు కార్యక్రమంలో సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే ఆళ్ళ నాని

ఏలూరు టౌన్: రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నవరత్నాల పథకాలు అమలు చేస్తూ వారి జీవితాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నాని అన్నారు. ఏలూరు నగరంలో 109వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. 28వ డివిజన్ టీడీ కాలనీ మసీదు సెంటరు నుంచి గడపగడపకు కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్యే నాని ఇంటింటికీ పాదయాత్రగా వెళుతూ ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. డివిజన్ నాయకులు కొల్లిపర సురేష్, కొలికిపాముల తిరుపతిరావు, లచ్చిరెడ్డి గోవిందరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మహిళలను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. ఏదైనా సాంకేతిక లోపంతో పథకాలకు దూరమైతే సమస్య పరిష్కరించి అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ళ నాని మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బలహీన వర్గాలకు పెద్దపీట వేయడంతో పాటు సామాజిక, ఆర్థిక, సమతుల్యతకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించేలా ప్రత్యేక ప్రణాళికతో ప్రభుత్వ పాలన చేస్తున్నారని తెలిపారు. రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరారు. ఏలూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా 30వేల పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. ఏలూరులోని మూడు జగనన్న కాలనీల్లో రూ. 13.50 కోట్లు నిధులతో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, ఏలూరు డిప్యూటీ మేయర్లు, జిల్లా కార్యదర్శులు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్లు నున్నా స్వాతి శ్రీదేవి, తంగెళ్ళ రాము, బత్తిన విజయ్‌కుమార్, పార్టీ నాయకులు వైఎస్‌వీ శివరావ్, పిట్టా ధనుంజయ్, లూటుకుర్తి సుభాష్, తోటకూర కిషోర్, నున్నా కిషోర్, డిప్యూటీ కమిషనర్ రాధ, పీఓ కృష్ణమూర్తి ఉన్నారు.

యువత ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి



ఆచార్యుడు నూజిళ్ళ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): ఆంగ్ల భాషకు అపరిమితమైన ఉద్యోగవకాశాలు ఉన్నాయని రెడ్డి కాలేజ్ ప్రిన్సిపల్ కేపీ రామరాజు అన్నారు. కళాశాల ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో నేటి ప్రపంచంలో ఆంగ్ల భాష ప్రాముఖ్యత అనే అంశంపై బుధవారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంగ్ల శాఖ అధ్యక్షురాలు జి.లక్ష్మీ సరస్వతి, ఉపన్యాసకులు కేఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ యువత ఆంగ్ల భాషపై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరంలోని ప్రభుత్వం ఆర్ట్స్ కాలేజ్ ఆంగ్ల ఆచార్యులు నూజిళ్ళ శ్రీనివాస్, ఐక్యూసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ జి.రాము, మహబూబ్ భాషా, మేడసాని శ్రీనివాసరావు, చంద్రశేఖర్, నూజిళ్ళ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాయామ విద్య బలోపేతానికి పీఈటీలకు స్పోర్ట్స్ కాంప్లెక్స్



ఏలూరు నియోజకవర్గస్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న పీఈటీలు

ఏలూరు (టూటౌన్): మొదటిసారిగా వ్యాయామ ఉపాధ్యాయుల స్పోర్ట్స్ కాంప్లెక్స్ మీటింగ్‌ను బుధవారం నిర్వహించారు. స్థానిక 12 పంపుల సెంటర్‌లోని గాంధీ మున్సిపల్ హైస్కూలు నందు ఏలూరు నియోజకవర్గ స్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు నియోజకవర్గ స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ ఎస్ఎస్ ప్రతాప్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం నుంచి వ్యాయామ ఉపాధ్యాయులకు కూడా ఇతర సబ్జెక్ట్ కాంప్లెక్స్ సమావేశాల మాదిరిగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు వ్యాయామ ఉపాధ్యాయులకు శిక్షణనిస్తామని తెలిపారు. దీనిలో భాగంగా నియోజకవర్గ స్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ మీటింగ్‌లో నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కాంప్లెక్స్ చైర్మన్ కె.కృష్ణ ప్రసాద్, ప్రత్యేక అతిథిగా కాంప్లెక్స్ సెక్రటరీ బీబీ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా హామీని విస్మరించిన బీజేపీ



సమరభేరి కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ.రవి

ఏలూరు (టూటౌన్) : దేశ ప్రజలపై అధిక ధరల భారాన్ని మోపి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పి ఇవ్వకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ.రవి విమర్శించారు. సీపీఎం చేపట్టిన ప్రజా భేరి యాత్రలో భాగంగా బుధవారం ఏలూరు నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి నిత్యావసర సరుకుల ధరలన్నీ ఆకాశానంటుతున్నాయని విమర్శించారు. రాఖీ పండుగ సందర్భంగా ప్రధాని మోదీ గ్యాస్ సిలిండర్‌పై రూ.200 తగ్గిస్తున్నట్లు ప్రకటించారని ఇది వాత పెట్టి వెన్న పూసినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. వారు అధికారం చేపట్టే నాటికి రూ.400 ఉన్న గ్యాస్ ధర రూ.1,200 చేరిందని, ఎనిమిదేళ్ల తరువాత రూ.200 తగ్గించడం సిగ్గు చేటన్నారు. దేశంలో నిరుద్యోగం రెట్టింపు అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.కిషోర్, బి.సోమయ్య, పి.ఆదిశేషు, వి.సాయిబాబు,బి.జగన్నాథరావు, కట్టా సత్యనారాయణ, ఎం.ఇస్సాకు, మీసాల సత్యం, జి.కోటేశ్వరరావు, జె.గోపి, గౌడ రవీంద్ర, షేక్ కరీముల్లా, షేక్ సైదాని పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి



ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా ప్రథమ మహాసభలో మాట్లాడుతున్న నెక్కంటి సుబ్బారావు

ఏలూరు (టూటౌన్): మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జాతీయ ఫెడరేషన్ సభ్యులు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు కోరారు. స్థానిక సీపీఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్‌లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ బుధవారం నిర్వహించారు. ఈ మహాసభకు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భజంత్రీ శ్రీనివాస్, జంగారెడ్డిగూడెం కార్యదర్శి కె.విగ్నేష్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కో–కన్వీనర్ తొర్లపాటి కుటుంబరావు నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధి నిర్వహణ చేసిన పారిశుద్ధ్య కార్మికుల్లో 130 మంది తమ విధి నిర్వహణలో మరణించారన్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్రం రూ.50వేలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని చెప్పినా ఇంత వరకూ చెల్లించలేదన్నారు. తక్షణం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని కోరారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య సిబ్బందిని పెంచాలన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిలారు మల్లేశ్వరరావు మాట్లాడుతూ వివిధ మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని, ప్రతి నెలా 1న జీతాలు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు, కె.కృష్ణమాచార్యులు, కడుపు కన్నయ్య, కె.విగ్నేష్ తదితరులు మాట్లాడారు. ఈ మహాసభలో యూనియన్ జంగారెడ్డిగూడెం ఇన్‌చార్జి జేవీ రమణరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొలిమే బాల యేసు పాల్గొన్నారు.

చర్మకారుల జీవన స్థితిగతులు మెరుగుపర్చాలి



చర్మకారుల సంక్షేమం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బేవనపల్లి లక్ష్మణ్‌కుమార్‌కు నియామకపత్రం అందిస్తున్న హరికృష్ణ

ఏలూరు (టూటౌన్): చర్మకారుల జీవన స్థితిగతులు మెరుగుపర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పాలిమేర హరికృష్ణ కోరారు. స్థానిక 44వ డివిజన్‌లోని గన్‌బజారులో బుధవారం నిర్వహించిన చర్మకారుల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా తోళ్ల పరిశ్రమలు కొనుగోలు కేంద్రాలు మూతబడి చర్మకారుల జీవన స్థితిగతులు అధ్వానంగా మారాయన్నారు. అనంతరం నూతనంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బేవనపల్లి లక్ష్మణ్‌కుమార్, ఏలూరు నగర అధ్యక్షుడిగా సోదిమెల్ల నాగరాజును నియమిస్తూ వారికి నియామకపత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గూడవల్లి శివ, కటారి రాజేష్, మందపాటి సోమరాజు, పాలిమేర రాజు, కటారి పూర్ణ, చింతాటి వెంకన్న పాల్గొన్నారు.

వెమ్ టెక్నాలజీ బాధితులకు న్యాయం చేయాలి

ఏలూరు (టూటౌన్) : స్థానిక వట్లూరులో వెమ్ టెక్నాలజీ పరిశ్రమ పేరుతో రైతుల నుంచి తీసుకున్న భూములకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని లేని పక్షంలో భూములను తిరిగి వారికే అప్పగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ కోరింది. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జీవరత్నం, పి.రామకృష్ణ మాట్లాడుతూ 2016లో టీడీపీ ప్రభుత్వ హయాంలో విమాన విడిభాగాల తయారీ పరిశ్రమ వట్లూరులో ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. దీనికోసం పెదపాడు మండలం వట్లూరులో పరిధిలో దాదాపుగా 340 ఎకరాలను వెమ్ టెక్నాలజీ సంస్థకు ఏపీఐఐసీ ద్వారా కేటాయించారన్నారు. అప్పట్లో ఎకరాకు రూ.2.50లక్షలు నష్టపరిహారం చెల్లిస్తామని టీడీపీ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక 2022లో వెమ్ టెక్నాలజీ నుంచి ఏపీఐఐసీ భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకుందన్నారు. దీనితో ఆ పరిశ్రమ వెనక్కి వెళ్లిపోయిందన్నారు. ఆ భూములను పేదలు సాగు చేసుకునే అవకాశం కల్పించి భూములను సంబంధిత రైతులకే తిరిగి అప్పగించాలని జీవరత్నం, రామకృష్ణ కోరారు.

ఇద్దరిపై కేసు నమోదు

ద్వారకాతిరుమల: అక్రమంగా ఒక పొలంలోకి ప్రవేశించి, దాని ఫెన్సింగ్‌ను ధ్వంసం చేయడంతో పాటు సంబంధిత రైతును బెదిరించిన ముగ్గురు వ్యక్తులపై ద్వారకాతిరుమల పోలీస్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు తెలిపిన కథనం ప్రకారం. మండలంలోని దొరసానిపాడు గ్రామానికి చెందిన వడ్లమూడి మురళీకృష్ణకు కొమ్మర గ్రామంలో 2.13 ఎకరాల పొలం ఉంది. అయితే ఇదే గ్రామానికి చెందిన చవల లక్ష్మణ్, చవల అంజి ఈనెల 13న రాత్రి మురళీకృష్ణ పొలంలోకి అక్రమంగా ప్రవేశించి, ఫెన్సింగ్ స్తంభాలను విరగ్గొట్టారు. ఇదేంటని వారిని అడుగగా తనను చంపుతానని లక్ష్మణ్, అంజిలు బెదిరించారని మురళీకృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ దుర్గారావు తెలిపారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	అరటి కాయ (1)	07–10
టమాటాలు	28	చిక్కుడు కాయలు	64
వంకాయలు (గులాబీ)	20	చామదుంపలు	40
వంకాయలు (కాంతులు)	34	ములక్కాడలు	05–08
వంకాయలు (తెలుపు)	40	కంద	48
బెండకాయలు	24	బీట్‌రూట్	36
పచ్చిమిర్చి	34–44	కీరా దోస	30
కాకర కాయలు	36–40	ఫ్రెంచ్‌బీన్స్	84
బీరకాయలు	24–40	అల్లం	120–220
క్యాబేజీ	28	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	36	పాలకూర	10
దొండకాయలు	30	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	30	గోంగూర	07
గోరుచిక్కుడు	30	పుదీనా	05
దోసకాయలు	24–36	క్యాప్సికమ్	6
ఆనబకాయ (1)	15–20	చిలకడదుంప	40
పొట్లకాయ(1)	20–25	కోడూరు చిక్కుడు	124
కూరగాయలు	కిలో ధర	నిమ్మకాయలు (డజను)	12–18

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	30
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	29
ఏలూరు – బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	33
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	16

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్	21.45	4820	14
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	17
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	12
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	23
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	12
ఏలూరు – బీహెచ్ఈఎల్	22.15	34820	29
ఏలూరు –బీహెచ్ఈఎల్	08.00	4794	రద్దు
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	29
ఏలూరు –విశాఖపట్నం	22.00	4838	31
ఏలూరు –తిరుపతి	16.00	4830	33

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



నూతన ఆలయ నమూనాను ఎమ్మెల్యే కొఠారుకు వివరిస్తున్న అర్చకులు

పెదవేగి : సకల సౌకర్యాలున్నా మానవాళికి దైవాశీస్సులు లేకపోతే అంతా శూన్యమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం పెదవేగి మండలం భోగాపురంలో రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్థానిక నాయకులు దిమ్మిటి రమేష్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని, జిల్లా వైఎస్సార్ సీపీ బీసీ నేత ఘంటా ప్రసాద్‌ను ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువాతో సత్కరించారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు, మండల కన్వీనర్ కామిరెడ్డి నాని, దిమ్మిటి రమేష్, పర్వతనేని నాగయ్య, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

వేదాల పరిరక్షణ అందరి బాధ్యత

గణపవరం: వేదాలు మన సంస్కృతీ సంప్రదాయాలకు మూలమని, వాటిని పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని పలువురు వక్తలు అన్నారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా గణపవరంలోని సభ్యాభివర్ధక నిలయం వేద పాఠశాలలో బుధవారం వేద పరిషత్ సభ నిర్వహించారు. గణపవరం గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏటా జంద్యాల పౌర్ణమికి వేదవిజ్ఞాన సభ నిర్వహించి, వేద విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణత పత్రాలను అందజేయడం అభినందనీయమన్నారు. దేశం నలుమూలల నుంచి సుమారు 110 మంది వేద విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. వేద విద్యార్థులకు, పండితులకు సరిపల్లె గాయత్రి బ్రాహ్మణ సేవాసంఘం ఉచితంగా వసతి, భోజన సదుపాయాలను కల్పించారు. గాయత్రి బ్రాహ్మణసేవా సంఘ అధ్యక్షుడు కె.సూర్యనారాయణమూర్తి, కార్యదర్శి కె.సత్యనారాయణమూర్తి, కోశాధికారి కె.సుబ్బరాజు, కె.విశారద పాల్గొన్నారు.

ఆటో యూనియన్ భవన నిర్మాణానికి కృషి



సిటీ అండ్ రూరల్ ఆటో యూనియన్ సమావేశంలో పాల్గొన్న గౌరవ అధ్యక్షుడు గూడవల్లి శ్రీనివాస్

ఏలూరు (టూటౌన్): నగరంలో ఆటో యూనియన్ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని సిటీ అండ్ రూరల్ ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు గూడవల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. బుధవారం నిర్వహించిన ఆటో యూనియన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు నగరబోయిన లీలా కృష్ణ, ఉపాధ్యక్షులు ఇనుముల శివరామకృష్ణ, కార్యదర్శి కొయ్యూరి బాబూరావు, జాయింట్ సెక్రటరీ పిల్లా సీతారామ్, కోశాధికారి బురిడి అప్పారావు, గౌరవ సలహాదార్లు భారతి వెంకట్రావు, గుజ్జుల నవీన్, కొత్తపల్లి ఫణికుమార్ పాల్గొన్నారు.

అర్హుల ఓట్లు తొలగిస్తే శాఖాపరమైన చర్యలు



భీమడోలులో ఓట్ల పరిశీలనలో పాల్గొన్న ఆర్డీవో పెంచల కిషోర్

భీమడోలు : అర్హుల ఓట్లను తొలగిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఉంగుటూరు నియోజవర్గ పరిశీలకులు, ఏలూరు ఆర్డీవో పెంచల కిషోర్ అన్నారు. భీమడోలు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం బూత్ లెవెల్ స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో పెంచల కిషోర్ పోలింగ్ స్టేషన్ల వారీ తొలగింపబడిన ఓటర్ల జాబితాల్లోని అంశాలను పరిశీలించారు. ఇంటింటికీ ఆర్డీవో వెళ్లి విచారణ చేసారు. డిప్యూటీ తహసీల్దార్ షంషూద్దీన్, వీఆర్వోలు వినయ్, మార్కేండేయులు, సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తనిఖీ

ఉంగుటూరు: ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలని ఆర్డీవో పెంచల కిషోర్ అన్నారు. బుధవారం ఉంగుటూరు తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం, అనంతరం ఉంగుటూరు మునసబుగారి పేటలో ఓట్లు తనిఖీ చేశారు. తహసీల్దారు వెంకటరమణ, ఎన్నికల డీటీ పోతురాజు పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

ద్వారకాతిరుమల: కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న ఇద్దరిపై బుధవారం కేసు నమోదు చేసినట్టు హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం. నిడమర్రు మండలం తోకలపల్లికి చెందిన బలే వెంకట సుబ్బరాజు సూచనల మేరకు, కృష్ణాజిల్లా, మండవల్లి మండలం నుచ్చుమిల్లి గ్రామానికి చెందిన ఘంటసాల సుదర్శన్ తన మినీ ఐషర్ వ్యాన్‌లో కోళ్ల వ్యర్థాలను బుధవారం సాయంత్రం తోకలపల్లికి తరలిస్తున్నాడు. ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి బ్రిడ్జి వద్దకు వచ్చేసరికి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు సదరు వాహనాన్ని తనిఖీ చేశారు. అందులో కోళ్ల వ్యర్థాలు ఉన్నట్టు గుర్తించి, వ్యాన్‌ను, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రజారోగ్యానికి భంగం కలిగేలా కోళ్ల వ్యర్థాలను అక్రమంగా రవాణా చేస్తున్న యజమాని వెంకట సుబ్బరాజు, డ్రైవర్ సుదర్శన్‌లపై కేసు నమోదు చేసినట్టు హెచ్‌సీ దుర్గారావు తెలిపారు.

నేడు దండు గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠ

కొయ్యలగూడెం: కనకాద్రిపురంలో నిర్వహించనున్న దండు గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 2 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10:43 గంటలకు అమ్మవారు, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.